

ర్యాగింగ్ చట్టరీత్యా నేరం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

పాఠశాల, కళాశాలల్లో ర్యాగింగ్ విధానం చట్టరీత్యా నేరమని కాకినాడ ఎఎస్‌పి పి.శ్రీనివాసరావు అన్నారు. ఎర్రవరం విజ్ఞాన జ్యోతి కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన హాజ రయ్యారై మాట్లాడారు. ముఖ్యంగా విద్యార్థినులు సైబర్ క్రైంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం డిఎస్‌పి సుంకర మురళీమోహన్, ప్రత్తిపాడు సిఐ కె.కిషోర్‌బాబు, ఏలేశ్వరం ఇన్‌ఛార్జి ఎస్ఐ అజయ్‌బాబు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎఎస్‌పి శ్రీనివాస్

పేదల వెనుకడుగు

సిఎం శంకుస్థాపన చేసిన చోట కానరాని నిర్మాణాలు - 16,601 మందికి పట్టాలు

రెండేళ్లయినా... 16 ఇళ్లు మాత్రమే పూర్తి


కనీసం రోడ్లు లేని కొమరగిరి లే అవుట్

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

ప్రభుత్వ తీరుతో గృహ నిర్మాణాలు చేపట్టడంలో పేదలు వెనకడుగు వేస్తున్నారు. సర్కారు వారి మాటలకు చేతలకు పొంతన కనిపించడం లేదు. స్వయంగా సీఎం చేతల మీదుగా శంకుస్థాపన జరిగిన చోట కూడా అదే సీన్. కాకినాడ సమీపంలో పేదలందరికీ ఇళ్ల నిర్మాణ పథకంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ శంకుస్థాపన చేసిన చోట పునాదుల దశకు కూడా చేరని ఇళ్ల పరిస్థితి చూస్తుంటే వాస్తవాలు తేటతెల్లమవుతున్నాయి. ప్రభుత్వ ఆడంబరాలకు వాస్తవాలకు పొంతనే లేకుండా ఉంది.

సొంత స్థలం లేక ఇల్లు నిర్మించుకోలేని పేదల కోసం ప్రభుత్వం జగనన్న కాలనీల పేరుతో ప్రత్యేక లేఅవుట్లను ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా రూరల్ ప్రాంతానికి చెందిన పేదలకు సెంటున్నర, పట్టణ ప్రాంతాల వారికి సెంటు స్థలం చొప్పున పట్టాలను పంపిణీ చేశారు. నిర్మాణానికి రూ.1.80 లక్షలు కేటాయించారు. ప్రభుత్వ స్థలాలు అందుబాటులో లేని చోట్ల ప్రయివేటు స్థలాలను కొనుగోలు చేసి లే అవుట్లను సిద్ధం చేశారు. అయితే భూముల ఎంపికలో క్షేత్రస్థాయిలో చేసిన పొరపాట్ల వలన వాటిల్లో పేదలు ఇళ్లు నిర్మించుకునేందుకు ఇష్టపడడం లేదు.

16 ఇళ్లు మాత్రమే పూర్తి

కాకినాడ నగరంలోని పేదలకు సుమారు 16 కిలోమీటర్ల దూరంలో ఉన్న యు.కొత్తపల్లి మండలం కొమరగిరి లేఅవుట్‌లో ఇళ్ల స్థలాలు కేటాయించారు. 2020 డిసెంబర్ 25న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాష్ట్ర వ్యాప్తంగా నవరత్నాలు పేదలందరికీ ఇల్లు పథకాన్ని ఇక్కడి నుంచే ప్రారంభించారు. ఇక్కడ నగర వాసులకు 16,601 పట్టాలు ఇచ్చారు. రెండేళ్లు గడిచినా కేవలం 16 ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయి. 24 ఇళ్లు మాత్రమే స్లాబులు పూర్తి అవ్వగా, స్లాబు ఎత్తు వరకూ 29 ఇళు ,,487 పునాదులు స్థాయిలో నిర్మించి వదిలేశారు. సాక్షాత్తూ సిఎం ప్రారంభించిన చోట పరిస్థితి ఇలా ఉంది. అయితే వీటిలో ఒక్కో ఇంటిని రూ.3 లక్షల వ్యయంతో 8,500 ఇళ్ల నిర్మాణానికి నెల్లూరుకి చెందిన జెఎన్‌ఆర్ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీకి ఇటీవల కాంట్రాక్ట్ ఇచ్చారు. సంబంధిత కాంట్రాక్ట్ సంస్థ 20 రోజుల క్రితమే పనులు మొదలుపెట్టింది.

కానరాని మౌలిక సదుపాయాలు

రాష్ట్రవ్యాప్తంగా ఇళ్ల నిర్మాణ పథకంలో ప్రభుత్వం మాట మార్చడం లబ్ధిదారులకు అశనిపాతమయింది. ఆశలసౌధం నిర్మించుకోవచ్చని ఆశిస్తే పెరిగిన ధరలు, ప్రభుత్వ తీరు కలిసి అసలుకే ఎసరు తెచ్చేలా ఉంది. అదే సమయంలో నివాస ప్రాంతాలకు సుదూరంగా కేటాయించడం కూడా మరో కారణంగా చెబుతున్నారు. కొమరగిరి లేఅవుట్ నగరానికి దాదాపు 16 కిలోమీటర్లు ఉండడంతో లబ్ధిదారులు ముందుకు రావడం లేదు. అలాగే రోడ్లు డ్రైన్లు వంటి సౌకర్యాలు కల్పించ లేదు. తాగునీరు, విద్యుత్ సదుపాయాలు లేవు. చిన్నపాటి వర్షం వస్తే చాలు లేఅవుట్‌లో కాలు పెట్టడానికి వీలు కూడా ఉండదని లబ్ధిదారులు వాపోతున్నారు. నిర్మాణానికి అవసరమైన మెటీరియల్ రవాణా చేసుకునేందుకు ఖర్చులు తడిసి మోపెడు అవుతున్నాయని తెలిపారు.

ప్రభుత్వం ఇస్తున్న రుణం సరిపోవడం లేదు



స్థలం వచ్చినా..ప్రభుత్వం ఇస్తున్న అరకొర సొమ్ము సరిపోక ఇంటి నిర్మాణం చేపట్టలేదు. ధరలు బాగా పెరిగిపోయాయి. ప్రభుత్వం సహాయం చేసి మా సొంత ఇంటి కలను నిజం చేయాలి.

- షేక్ బషీర్, 13వ డివిజన్, సాంబమూర్తి నగర్, కాకినాడ

సదుపాయాలు లేవు



అప్పు చేసైనా ఇంటిని నిర్మించుకోవాలని అనుకున్నాం. కానీ ఇక్కడ సదుపాయాలు ఏమీ అందుబాటులో లేవు. రోడ్లు, డ్రెయినేజీలు ఎప్పటికి నిర్మాణం అవుతాయో తెలియదు. మౌలిక వసతులు లేకుండా ఇల్లు ఎలా నిర్మించుకోవాలి. పెరిగిన ధరలతో ఇంటి నిర్మాణం ఇప్పట్లో కష్టమే.

- కొలగాని లక్ష్మి, 34 డివిజన్, మెయిన్ రోడ్డు, కాకినాడ


కళాశాల గేట్ ముందు నినాదాలు చేస్తున్న విద్యార్థులు, ఐద్వా నాయకులు

హింస లేని సమాజానికి కృషి చేద్దాం

- మద్యం , మత్తు పదార్థాలను నివారించాలి

- ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి రమణి

ప్రజాశక్తి - కాకినాడ

హింస లేని సమాజానికి కృషి చేద్దామని ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి సిహెచ్ రమణి పిలుపునిచ్చారు. స్థానిక జగన్నాథపురం మహిళా కళాశాల వద్ద శుక్రవారం మద్యం మత్తు పదార్థాలను నివారించాలని అనే అంశంపై సిహెచ్ఎన్ మూర్తిరాజు అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో రమణి మాట్లాడుతూ సమాజంలో హింసపోవాలంటే మద్యం, మత్తు పదార్థాలను నివారించాలన్నారు. అశ్లీల వెబ్ సైట్లు నియంత్రించాలన్నారు. ఐద్వా రాష్ట్రవ్యాప్తంగా నవంబర్ 25 నుండి డిసెంబర్ 10 వరకు వివిధ కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. రిటైర్డ్ ప్రిన్సిపల్ భారత లక్ష్మి మాట్లాడుతూ హింస లేని సమాజానికి అందరిలో అవగాహన తీసుకురావాలన్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ కే ప్రవీణ మాట్లాడుతూ సమాజంలో మహిళలు, చిన్నారులు పడుతున్న ఇబ్బందులను మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి తమ దష్టికి తీసుకొచ్చినట్లయితే తప్పనిసరిగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఐద్వా నాయకులు కె.నాగజ్యోతి, ఎస్‌కె సిద్ధిక మాట్లాడారు. అనంతరం కాలేజ్ గేటు ముందు విద్యార్థినులు, సిబ్బందితో కలిసి మద్యం, మత్తు పదార్థాలను నివారించాలని, మహిళలపై చిన్నారులపై దాడులను అరికట్టాలని నినాదాలు చేశారు.


అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

ఎస్‌సి, ఎస్‌టి ప్రత్యేక స్పందనకు 55 అర్జీలు

ప్రజాశక్తి - కాకినాడ

కలెక్టరు కార్యాలయంలో శుక్రవారం ఎస్‌సి, ఎస్‌టి పత్యేక స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టరు డాక్టర్ కృతికా శుక్లా డీఆర్ఒ కె.శ్రీధర్ రెడ్డి, జడ్‌పి సీఈవో ఎన్.వి.వి. సత్యనారాయణ, కెఎస్ఈజెడ్ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ కె.మనోరమలతో కలిసి మొత్తం 55 అర్జీలు స్వీకరించారు. ఈ అర్జీలపై అధికారులు నాణ్యతతో కూడిన నివేదికతో గడువులోపు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

9 వేల ఇళ్ల నిర్మాణానికి చర్యలు

- రూ 44 కోట్లతో మౌలిక సదుపాయాలు

- గృహ నిర్మాణ సమీక్షలో కమిషనర్ రమేష్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ సిటీ నియోజకవర్గ లబ్ధిదారుల కోసం స్థలాలు కేటాయించిన కొమరగిరి లేఔట్ త్వరలోనే మరో మినీ టౌన్ షిప్‌గా అవతరించబోతోందని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్ చెప్పారు. కార్పొరేషన్ కార్యాలయంలో అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావుతో కలిసి గృహ నిర్మాణ ప్రగతిపై శుక్రవారం హౌసింగ్, విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా, నగరపాలక సంస్థ ప్రత్యేకాధికారులతో కమిషనర్ సమీక్షించారు. గృహ నిర్మాణం విషయంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని కోరారు. ముఖ్యంగా కొమరగిరి లేఔట్ లో ఇప్పటికే 8500 మంది ఇళ్ల నిర్మాణం కోసం ఆమోద పత్రాలు కూడా ఇచ్చారన్నారు. అతి త్వరలోనే ఇళ్ల నిర్మాణాలు కూడా వేగవంతంగా ప్రారంభం కాబోతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో నిర్మాణం కాబోతున్న ప్రతి ఇంటికి విద్యుత్ కనెక్షన్ ఇచ్చే లక్ష్యంతో రూ 15 కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరయిందన్నారు. కొమ్మరగిరి లేఔట్‌లోని 11 బ్లాక్‌లలో మంచినీటి రిజర్వాయర్ల ఏర్పాటు కోసం రూ.29 కోట్లు విడుదలైనట్లు కమిషనర్ చెప్పారు. అలాగే 2.80 కోట్ల వ్యయంతో అంతర్గత రహదారుల నిర్మాణానికి కూడా ప్రతిపాదనలు పంపామని, త్వరలోనే నిధులు విడుదలవుతాయన్నారు. ఇంటి నిర్మాణాలను పూర్తి నాణ్యత ప్రమాణాలతో జరిగేలా ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.

అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు మాట్లాడుతూ కొమరగిరి లేఔట్ లో పునాదుల నిర్మాణానికి స్వయం సహాయక సంఘాల సభ్యులుగా ఉన్న గృహ నిర్మాణ లబ్ధిదారుల కోసం రూ 35 వేలు అందించే అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ రమేష్

ఇప్పటికే సుమారు 4000 మందికి బ్యాంకు లింకేజీకి ఆమోదం లభించిందని, డిసెంబర్ చివరినాటికి మొత్తం లబ్ధిదారులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొమరగిరి లేఔట్ లోని మిగిలిన లబ్ధిదారులను నుంచి కూడా ఇళ్ల నిర్మాణానికి ఆమోద పత్రాలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ కార్యదర్శి ఎం. ఏసుబాబు, హౌసింగ్ డీఈ గుప్తా, ట్రాన్స్‌కో డిఇ ప్రసాద్, టిపిఆర్ఓ మానే కృష్ణమోహన్, నగరపాలక సంస్థ డీఈ శ్రీనివాస్, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఈఈ కె వీర వెంకట చౌదరి, ట్రైడ్కో డిఈ రాజు, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.


అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న కార్మికులు

'పట్టాభి' కార్మికుల పాదయాత్ర

ప్రజాశక్తి - పెద్దాపురం

వాలుతిమ్మాపురం రహదారిలోని పట్టాభి ఆగ్రో పరిశ్రమంలో తొలగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని చేపట్టాలని శుక్రవారం కార్మికులు వాలు తిమ్మాపురం గ్రామ సచివాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పాదయాత్ర ప్రారంభించారు. ఈసందర్భంగా లలిత ఎంటర్‌ప్రైజెస్, పట్టాభి ఆగ్రో ఫుడ్స్, గిరిజ పవర్ ప్లాంట్ పరిశ్రమల వద్ద సభలు పెట్టి ప్రసంగించారు. సిఐటియు జిల్లా నాయకులు డి క్రాంతి కుమార్ మాట్లాడుతూ పట్టాభి ఆగ్రో ఫుడ్స్ యాజమాన్యం పరిశ్రమలో ఈ ప్రాంత వాసులను తొలగించటం దుర్మార్గమన్నారు. ప్రభుత్వం నుండి అన్ని సదుపాయాలు, రాయితీలు పొందుతూ చట్టబద్ధంగా కార్మికులకు అమలు చేయాల్సిన ఒక్క సదుపాయాన్ని కూడా కార్మికులకు అమలు చేయడం లేదన్నారు. తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకుని కార్మిక చట్టాలను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు గడిగట్ల సత్తిబాబు, దేవా బత్తుల రమేష్, బేదంపూడి పెద్దబాబు, కందా శివ, గోళ్ల బాలరాజు, పెంకే శ్రీను, కొమ్ము వరప్రసాద్, కుందేటి జాన్, బారంగి తేజా, యోహాన్ రాజు, బి శ్రీను పాల్గొన్నారు.

ప్రత్యేక పారిశుధ్య పనులు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీదు రాజు ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక 11వ వార్డు యానాదుల కాలనీలో మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో వీధుల్లో పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. వీధులను శుభ్రంచేసి, డ్రెయిన్లలో పూడుకుపోయిన మట్టిని వెలికి తీసి తరలించారు. కార్యక్రమంలో శానిటరీ మేస్త్రీలు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

కరప మండలం వేములవాడ చివరి ప్రాంతమైన సిరిగలపల్లి లంకగ్రామంలో విష జ్వరాలు సోకడంతో ఆ గ్రామంలో పారిశుద్ధ్య పనులను త్వరితగతిని చేపట్టామని మండల పంచాయతీ విస్తరణ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. ఇఒపిఆర్డి శ్రీనివాసరావు పంచాయతీ కార్యదర్శి వీరభద్రరావు పారిశుద్ధ్య సిబ్బందితో తుప్పలు మురుగునీటి కుంటలును పూడ్చి వేయించారు. వీధులు శుభ్రం చేయించ డ్రైనేజీలను శుభ్రపరచి బ్లీచింగ్ పౌడర్ చల్లించి, దోమల వ్యాప్తి చెందకుండా మందు పిచికారి చేశారు. గ్రామంలో ప్రజలు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ఆటోలో మైక్ ప్రచారం నిర్వహించారు. గ్రామంలో వైద్య శిబిరం కొనసాగుతోంది. ఇంటింటికి ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది వెళ్లి వైద్యుల ఆధ్వర్యంలో సూచనలు సలహాలు చేసినట్లు తెలిపారు.

ఇకపై పన్ను వసూళ్లకు స్పెషల్ డ్రైవ్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్ను, కుళాయి పన్ను, ఖాళీస్థలాల పన్ను వసూళ్ళకు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు పేర్కొన్నారు. స్థానిక స్మార్ట్‌సిటీ కార్యాలయంలో పన్నుల వసూళ్ళపై శుక్రవారం సాయంత్రం సమీ క్షించారు. రెవెన్యూ అధికారులు ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు హాజరయ్యారు. ఏడీసీ మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.48 కోట్లు ఆస్తి పన్ను వసూలు కావాల్సి ఉండగా, ఇప్పటి వరకు రూ.28కోట్లు వసూళ్ల అయ్యాయన్నారు. మార్చి చివరినాటికి మిగిలిన రూ.20 కోట్ల పన్ను బకాయిలు వసూలు చేసి నూరుశాతం లక్ష్యాన్ని సాధించేందుకు ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళ్ళాలన్నారు. మొండి బకాయిలు, వాణిజ్య సముదాయాలు పన్నుల విషయంలో రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు స్వయంగా పర్యవేక్షించాలన్నారు. అనంతరం యూజర్ చార్జీలపై సమీక్ష నిర్వహిస్తూ పజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందించే లక్ష్యంతో ప్రతిపాదించిన యూజర్‌చార్జీలను విధిగా వసూలు చేయాలన్నారు. వాహనాల నిర్వహణకు ప్రతీ నెల 56 లక్షలు ఖర్చు అవుతుందని, ఈ సొమ్మును యూజర్ చార్జీలు ద్వారా వచ్చిన ఆదాయంతోనే సమకూర్చుకోవలసి ఉంటుందని స్పష్టం చేశారు. సాధారణ ప్రాంతాల్లో రూ.90 చొప్పున, మురికివాడల్లో రూ.30 చొప్పున వసూళ్ళు చేయాలన్నారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, ఆరోగ్యాధికారి డాక్టర్ ఫద్వీచరణ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.


జ్యోతుల అగ్రి గొడౌన్‌ను పరిశీలిస్తున్న జెసి ఇలక్కియా

సీఎంఆర్ డెలివరీ వేగవంతం

ప్రజాశక్తి - సామర్లకోట

రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని మిల్లర్ల ద్వారా సివిల్ సప్లయి శాఖకు అందించేందుకు సిఎంఆర్ డెలివరీ కార్యక్రమాన్ని వేగవంతం చేస్తున్నట్టు జిల్లా జాయింట్ కలెక్టర్ ఇలక్కియా అన్నారు. సివిల్ సప్లయికు అందించేందుకు రైస్ మిల్లులు నుంచి సేకరించే బియ్యాన్ని భద్రపరిచేందుకు సామర్లకోట- పెద్దాపురం ఏడిబి రోడ్‌లో ఉన్న జ్యోతుల అగ్రి గొడౌన్లను శుక్రవారం జెసి ఇలక్కియా పరిశీలించారు. ఈ సందర్భంగా బియ్యం స్టోరేజ్‌కి సంబంధించి ప్రక్రియను ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి సీఎంఆర్ డెలివరీకి మొదటిగా ఆదిలక్ష్మి రైస్ మిల్ నుంచి సేకరిస్తున్నట్టు చెప్పారు. ఇప్పటివరకు సామర్లకోట మండల పరిధిలో వరి కోతలు దాదాపుగా పూర్తయన్నారు. రైతులు ఆర్‌బికెలకు విక్రయించిన ధాన్యానికి సంబంధించి రూ.60 కోట్లు పైనే బిల్లులను రైతులకు అందిం చినట్లు చెప్పారు. రైతులకు ఎలాంటి సందేహాలు ఉన్న రైతు భరోసా కేంద్రాల్లో సిబ్బందిని సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. సాధ్యమైనంత మేరకు రైతులు ధాన్యాన్ని బాగా ఆరబెట్టి విక్రయించడం వల్ల గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 263 పిపిసి కేంద్రాలు ఉండగా వాటిలో టెక్నికల్ అసిస్టెంట్లను, డీఈఒ లను ఏర్పాటు చేశామన్నారు. వారి సేవలు సరిపడని పక్షంలో అవసరమైన చోట మరింత మందిని నియమించేందుకు చర్యలు చేపట్టినట్టు జెసి చెప్పారు. ఈ సందర్భంగా అగ్రిగోదములను ఆమె పరిశీలించి వాటి సామర్థ్యాన్ని సివిల్ సప్లయి జిల్లా మేనేజర్ పుష్పమణిని అడిగి తెలుసుకున్నారు. రైస్ మిల్లు ద్వారా వచ్చిన బియ్యం నాణ్యతను ఆమె పరిశీలించి అధికారులకు పలు సూచనలు అందించారు. కార్యక్రమంలో జెసి వెంట సివిల్ సప్లయి టెక్నికల్ అసిస్టెంట్ మేనేజర్ విజయరాజు, వ్యవసాయ శాఖ ఇన్చార్జి ఏడీ ఎ.రత్న ప్రశాంతి, తహశీల్దార్ లక్ష్మీనరసకుమారి, ఎంఎస్ఓ రాజామణి, ఆర్ ఐ రాజేష్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో క్వింటాల్‌కు కేజీ తరుగు

ప్రజాశక్తి - గండేపల్లి

వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ధాన్యం కొనుగోలు క్వింటాకు కేజీ తరుగు చొప్పున కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించినట్లు తహశీల్దార్ చిన్నారావు తెలిపారు. గ్రామంలో రైతు భరోసా కేంద్రాన్ని ఆయన శుక్రవారం రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు ఎంతవరకు జరిగిందనే దానిపై వివరణతో తెలుసు కోవడంతో పాటు అలాగే జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు మేరకు రైతులు కు అవగాహన కల్పించి ధాన్యం కొనుగోలు చేపట్టాలని రైతు భరోసా కేంద్రాల యొక్క సిబ్బందికి తెలియజేశారు ఇప్పటివరకు ఎంతమంది రైతులు వద్ద ఎంత ధాన్యం కొనుగోలు చేసింది వివరాలు అడిగి తెలుసుకున్నారు.


ప్రాజెక్టుల రూపకల్పనలో విజేతలతో వీసి ప్రసాద్‌రాజు, అధ్యాపకులు

భావి శాస్త్రవేత్తలను తీర్చిదిద్దాలి

ప్రజాశక్తి - కాకినాడ

భావి శాస్త్రవేత్తలను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ ఉపకులపతి జి.వి.ఆర్ ప్రసాద రాజు అన్నారు. స్థానిక గీతం ఆంగ్లమాధ్యమ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి 30వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ఘనంగా ముగిసింది. ఎపి రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి(అప్ కాస్ట్), జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో 267 ప్రాజెక్టులు విద్యార్థులు ప్రదర్శించారు. వీటి నుంచి ఏడు ప్రాజెక్టులను రాష్ట్ర స్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్‌కు ఎంపిక చేశారు. పాఠశాల విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు డి. మధుసూదన రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జెఎన్‌టియూ ఉపకులపతి ఆచార్య జి.వి.ఆర్ ప్రసాద రాజు మాట్లాడారు. కాకినాడ అర్బన్ ఉప తనిఖీ అధికారిణి వి.పి.జి వాణి కుమారి, పాఠశాల కరస్పాండెంట్ ఎమ్. సుజ్నాన్,. పాఠశాల ప్రిన్సిపాల్ సురభి శారద మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు అవసరమైన ప్రాజెక్టులు రూపొందించాలని తెలిపారు. కార్యక్రమంలో కాకినాడ ఉప విద్యాశాఖాధికారి ఆర్.జె డేనియల్ రాజు, కాకినాడ రూరల్ ఎంఇఓ ఎస్.గణేష్ బాబు, తోటకూర సాయిరామకృష్ణ, కేసరి శ్రీనివాసరావు, జి.వసంతకుమార్, కెవి.ఎస్.ఎస్ ప్రసాద్, కె..వెంకట రావు, పి.వి బహ్మానందం, కె.వి.కె మహేశ్వరరావు, బాల శాస్త్రవేత్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయికి ఎంపికైన ప్రాజెక్టులు..

1. మదర్ థెరీసా మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల, గొడారిగుంట, కాకినాడ, 2.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎల్.ఎన్ పురం పెదపూడి మండలం , 3 శ్రీ ప్రకాష్ సినర్జీ స్కూల్, కాకినాడ 4. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వి.కొత్తూరు, తుని 5.గీతం ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాల, నరసన్న నగర్, కాకినాడ 6. మునిసిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల, (ఎ.ఎఫ్..సి) శ్రీనగర్, కాకినాడ 7. మండల ప్రజా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, చిన్న జగ్గంపేట, గొల్లప్రోలు మండలం.

కార్టూ'నిజం'



నిత్యం పడే పెట్రోలు, గ్యాస్, కరెంట్ పిడుగుల ముందు ఇవో లెక్కా..!!

ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

ప్రభుత్వ శాఖలన్నీ ప్రజా ప్రతినిధులతో కలిసి సమన్వయంతో పని చేయాలని తాళ్లరేవు ఎంపిపి రాయుడు సునీత అన్నారు. శుక్రవారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. వ్యవసాయ రంగానికి సంబంధించి రైతులు పండించిన ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేసి రైతుల అకౌంట్లో నగదు వెంటనే జమ చేసేలా అధికారులు కృషి చేయాలన్నారు. జగనన్న ప్రభుత్వం ద్వారా వారం రోజుల్లో రైతుల అకౌంట్లో నగదు జమ చేస్తున్నారని, అది రైతులందరికీ తెలిసేలా ప్రచారం చేసి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలన్నారు. విద్య, వైద్యం ఇతర రంగాలు ప్రజలకు మరింత చేరువ కావాలన్నారు. వైస్ ఎంపీపీ ధూళిపూడి నాగేంద్రప్రసాద్, పోలేకుర్రు సర్పంచ్ వెంటపల్లి నూకరాజు, కోరంగి ఎంపిటిసి సభ్యులు పోతుల రత్నకుమారి, జార్జిపేట సర్పంచ్ పేర్ని ఆదినారాయణమూర్తి, జి.వేమవరం ఎంపిటిసి సభ్యులు వై.అప్పారావు, నీలపల్లి ఎంపిటిసి సభ్యుడు సూరిబాబు, తదితరులు పలు సమస్యలపై మాట్లాడారు.15వ ఆర్థిక సంఘం నిధులు రూ. కోటి 50 లక్షలు, సాధారణ నిధులు రూ. 60 లక్షలకు సంబంధించి ప్రజా ప్రతినిధులు కోరిన పనులకు సభలో ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్, వైస్ ఎంపీపీ కోపనాతి లలిత, ఎంపీడీవో ఎమ్. అనుపమ, తహసిల్దార్ పోతురాజు, ఎంఇఒ ఏ. మంగాయమ్మ, మండల స్థాయి, పంచాయతీ, సచివాలయ అధికారులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి రాయుడు సునీత

క్వారీల్లో కొనసాగుతున్న తనిఖీలు

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని ఎస్ పైడిపాల, తిరుపతయ్యపేట గ్రామాలలో తవ్వకాలు నిర్వహిస్తున్న ఎనిమిది నల్లరాతి క్వారీలలో శుక్రవారం గనుల శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. పరిశీలించిన క్వారీలలో ఎక్కడ పని చేయడం లేదని ఎజి రవికుమార్ విలేకరులకు తెలిపారు ఈ తనిఖీలలో రాయల్టీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్. టెక్నికల్ అసిస్టెంట్ సంతోష్ ఉన్నారు .

యుటిఎఫ్ కరప మండల కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-కరప



అధ్యక్షుడు శ్రీరామ్ - ప్రధాన కార్యదర్శి వెంకటరమణ

కరప మండల యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నుకున్నట్లు యుటిఎఫ్ జిల్లా ఎన్నికల అధికారి పెద్దిరాజు తెలిపారు. కరపలో శుక్రవారం జరిగిన యుటిఎఫ్ మండల కార్యవర్గం ఎన్నికకు జిల్లా ఎన్నికల అధికారిగా పెద్దిరాజు వ్యవహ రించారు. ముఖ్య అతిథులుగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వర్మ, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నగేష్ చక్రవర్తులు హాజరయ్యారు. నూతన కార్యవర్గం మండల అధ్యక్షులుగా తలాటం శ్రీరామ్, ప్రధాన కార్య దర్శిగా కుడిపూడి వెంకటరమణ, గౌరవ అధ్యక్షులుగా వడ్డీ వెంకటేశ్వరరావు, అధ్యక్షుడుగా పివి సత్యనారాయణ, అసోసియేట్ అధ్యక్షురాలిగా కె.వి.లక్ష్మి, ఎఫ్‌డబ్ల్యుఎస్ కార్యదర్శిగా వి.శ్రీరామారావు పత్రికా కార్యదర్శిగా అర్జున్, మహిళా కార్య దర్శిగా దేవీ సునందకుమారి, కార్య దర్శులుగా కాకర సత్యనారాయణ, వి.తేజ, ఎం.సుదర్శన బాబు, వీరబాబు, కడలి శ్రీనివాస్, వనమాడి శ్రీనివాస్ తదితరులు ఎన్నికయ్యారు. సభ్యులు ప్రస్తుత పరిస్థితులు, పోరాటాలు, భవిష్యత్తు కార్యాచరణ తెలియజేశారు. యూటీఎఫ్ మండల నూతన కార్యవర్గం ఉపాధ్యాయుల పక్షాన నిలబడి సమస్యలు పరిష్కరిస్తామని, ప్రభుత్వ విద్యా రంగం బలోపేతం చేయడంలో భాగస్వాములుగా ఉంటామని తెలియజేశారు.


గడప గడపకు కార్యక్రమంలో ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు

సంతృప్తి పాలనే జగన్ అజెండా

- ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు

ప్రజాశక్తి - కిర్లంపూడి(జగ్గంపేట)

ప్రజలకు సంతృప్తి పాలన అందించడమే జగన్ అజెండా అని జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు అన్నారు. జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం వేలంకలో గడపగడపకు కార్యక్రమంలో భాగంగా ఎంఎల్ఎ చంటిబాబు ప్రజలకు సంక్షేమ పథకాలు వివరించి, వారి సమస్యలను తెలుసుకున్నారు. జగన్ అందించే ప్రతి సంక్షేమ పథకం చేరుతుందో లేదో అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీపీ తోట రవి, జడ్‌పిటిసి తనయుడు తోట గాంధీ, కర్లంపూడి సొసైటీ అధ్యక్షుడు చదలాడ బాబి, కిర్లంపూడి మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు దోమల గంగాధర్, ఎంపిటిసి, సర్పంచులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

మహిళ అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి - మండపేట

స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్లో మహిళా అదశ్యంపై శుక్రవారం కేసు నమోదయ్యింది. పట్టణ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక గాంధీనగరానికి చెందిన వివాహిత ఏ. స్వర్ణకుమారికి స్థానిక సైదులు పేటకు చెందిన సత్తిబాబుతో వివాహం జరిగింది. అయితే గత ఏడాది నుంచి ఆమెకు మతిస్థిమితం లేకపోవడంతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఈనెల 22వ తేదీన మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఇంటిలో ఎవరికీ చెప్పకుండా వెళ్ళిపోయింది. బంధువులు, చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎంత వెతికిన ఆమె ఆచూకీ లభించకపోవడంతో తండ్రి సత్తిబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్.ఐ కే.అప్పారావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కాలువలో గుర్తుతెలియని మృతదేహం

ప్రజాశక్తి- రావులపాలెం

రావులపాలెం మండలం గోపాలపురం ప్రధాన పంట కాలవలో శుక్రవారం గుర్తుతెలియని మతదేహాన్ని కనుగొన్నట్లు ఎస్ఐ వెంకటరమణ తెలిపారు. మతుడి వయస్సు40 నుంచి 45 ఏళ్ల మధ్య ఉంటుందన్నారు. మతుడి శరీరంపై నలుపురంగు నిక్కరు ఉందన్నారు. మతదేహాన్ని పోస్టుమార్టం కోసం కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని తెలిపారు.

విద్యుత్ మోటార్లు చోరీ

ప్రజాశక్తి -ఆత్రేయపురం

మండలంలోని రెండు గ్రామాల్లో విద్యుత్ మోటర్లు చోరీకి గురయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కట్టుంగలో వీర్రెడ్డికి చెందిన స్థలంలో వేసిన 3హెచ్ పి మోటార్ను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. అలాగే తాడిపూడి జగనన్న ఇళ్ల స్థలాలలో పంచాయతీ వారు ఏర్పాటుచేసిన రెండు మోటార్లు చోరీకి గురయ్యాయి. ఈ మేరకు కేసులు నమోదు చేశామని ఎస్ఐ సుధాకర్ తెలిపారు.

కల్వర్టు గోడను ఢీకొన్న స్కూల్ బస్సు

ప్రజాశక్తి -కాట్రేనికోన

పల్లంకుర్రు నుంచి అమలాపురం వెళ్తున్న భాష్యం స్కూలు బస్సు కందికుప్ప పెట్రోల్ బంక్ వద్ద అదుపు తప్పి కల్వర్టు గోడను ఢీ కొట్టింది. ఎదురుగా వస్తున్న ఆర్టిసి బస్సును తప్పించబోవడంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో ముగ్గురు విద్యార్థులు స్వల్ప గాయాలకు గురయ్యారు. భయాందోళనకు గురైన పిల్లలు కేకలతో ఆ ప్రాంతమంతా దద్దరిల్లింది. సమీపంలోని పెట్రోల్ బంకు సిబ్బంది బస్సులోంచి విద్యార్థులను దింపి ధైర్యం చెప్పారు. సమాచారం తెలుసుకున్న తల్లిదండ్రులు సంఘటన స్థలానికి చేరుకుని పిల్లలను ఇంటికి తీసుకెళ్లారు. పోలీసులు వివరాలు సేకరించారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని గాడి మొగ పంచాయతీ సమీపంలో మెయిన్ రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో చింతా విజయ(28) మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు కాకినాడ ఏటిమొగకు చెందిన చింత విజయ గాడి మొగలో తన మేనమామ సంగాడి మావుళ్లు వద్ద ఉంటోంది. ఒక ప్రయివేటు రొయ్యల కంపెనీలో అకౌంటెంట్గా విధులు నిర్వహిస్తుంది. శుక్రవారం ఉదయం కోరంగిలో ఉన్న రొయ్యల కంపెనీకి వెళ్లడానికి ఆటో కోసం రోడ్డు పక్కన నడిచి వెళుతుండగా దరియాల తిప్ప పెట్రోల్ బంక్ నుంచి తాళ్ళరేవు వైపు వస్తున్న ట్యాంకర్ ఆమెను ఢీకొంది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జిజిహెచ్కు తరలించారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థులకు గాయాలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని పోలేకుర్రు జై భీమ్ పేట సమీపంలో శుక్రవారం ఇరిగేషన్ కార్యాలయం ఎదురుగా జాతీయ రహదారి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులకు గాయాలయ్యాయి. కోరంగి పోలీసులు, చెక్ పోస్ట్ పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాలకు చెందిన ఎం.సందీప్, ఎన్.ఉదయ్, బైకుపై యానాం నుంచి కాకినాడవైపు వెళ్తున్నారు. అదే సమయంలో తాళ్లరేవు నుంచి అమలాపురం వైపు వెళ్తున్న కారును ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో సందీప్, ఉదయ్ గాయపడ్డారు. సందీప్ అపస్మారక స్థితిలో ఉన్నాడు. అతన్ని 108లో కాకినాడ జిజిహెచ్కు తరలించారు. కారులో ఉన్న వారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. కోరంగి పోలీసులు కేసు నమోదు చేశారు.

కట్నం వేధింపులపై కేసు నమోదు

ప్రజాశక్తి -మామిడికుదురు

అదనపు కట్నం కోసం వేధిస్తున్నారంటూ ఆదుర్రుకు చెందిన పితాని నాగలక్ష్మి ఫిర్యాదుపై కేసు నమోదు చేశామని నగరం ఎస్ఐ షేక్ జానీబాషా తెలిపారు. అయినవిల్లి మండలం తొత్తరమూడి పెదపాలేనికి చెందిన పితాని గణేశ్వరరావుతో నాగలక్ష్మికి 2019 నవంబర్ 6న వివాహమైంది. ఆ సమయంలో రూ.1.90లక్షల వరకూ కట్నం, మూడు కాసుల బంగారం ఇచ్చినట్లు నాగలక్ష్మి ఫిర్యాదులో పేర్కొంది. అనతంరం వారికి పాప పుట్టింది. అప్పటి నుంచి అదనపు కట్నం భర్తతో పాటు మెట్టింటి వారు వేధిస్తున్నారని పేర్కొంది. భర్త గణేశ్వరరావు, అత్త గహలక్ష్మి, మామ కృష్ణమూర్తి, ఆడపడుచు భాగ్యశ్రీలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసింది.

మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - కాజులూరు

అనధికారికంగా మద్యం విక్రయిస్తున్న అడబాల వెంకటరమణను అరెస్టు చేసినట్లు తాళ్లరేవు ఎస్ఇబి సిఐ జెవి.భవాని తెలిపారు. మండలంలోని జగన్నాథగిరిలో అనధికారికంగా మద్యం విక్రయిస్తున్నారని గ్రామస్తులు స్పందనలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్ఇబి సిబ్బంది తనిఖీలు నిర్వహించగా అడబాల వెంకటరమణ వద్ద పది మద్యం బాటిల్లు లభించాయని తెలిపారు. నిందితుని శనివారం కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి -అమలాపురం

జిల్లాలో ఇటీవల సంభవించిన గోదావరి వరదల్లో కొట్టుకుపోయి మరణించిన పి.గన్నవరం మండలం మానేపల్లి గ్రామానికి చెందిన కారాడి రామకృష్ణ, కడలి శ్రీనివాసరావుల కుటుంబాలకు ముఖ్యమంత్రి మంజూరు చేసిన చెక్కులను కలెక్టర్ హిమాన్షుశుక్లా, ఎంఎల్ఎ చిట్టిబాబు చేతుల మీదుగా శుక్రవారం అందించారు.ఎ గతంలో ఒక్కొక్క కుటుంబానికి ఇచ్చిన రూ.4 లక్షల అందించారు. అదనంగా మరో రూ.6లక్షల చొప్పున మంజూరైన చెక్కులను మృతుల కుటుంబ సభ్యులు కారాడి లక్ష్మి , కడలి మంగాలక్ష్మిలకు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పితాని చంద్రకళ, హితకారిణి సమాజం అధ్యక్షులు కాశీ మునికుమారి, నాయకులు నరసింహారావు, కుసుమ సునీల్, వారా లక్ష్మి నరసింహరామ్, తహశీల్దార్ గోపాలకష్ణ తదితరులు పాల్గొన్నారు.

'అన్నపూర్ణ'కు సిఎస్ఆర్ గుర్తింపు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని ర్యాలి గ్రామానికి చెందిన అన్నపూర్ణ ఆర్ఫాన్స్ సేవా సమితికి సిఎస్ఆర్ గుర్తింపును కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందని సంస్థ అధ్యక్షురాలు కాశిన అన్నపూర్ణ తెలిపారు. శుక్రవారం స్థానిక మ్యాజిక్ హౌస్లో ఈ వివరాలు మీడియాకు వివరించారు. ఈ ప్రభుత్వ ఉత్తర్వులు ద్వార కార్పొరేట్ సంస్థలతో కలిసి సామాజిక సేవ చేసే అవకాశం తమ సంస్థకు దక్కిందన్నారు. ఈ గుర్తింపు మరింత బాధ్యతను పెంచిందన్నారు.

చిత్రలేఖనంలో రావులపాలెం బాలికలకు బంగారు పతకాలు

ప్రజాశక్తి-రావులపాలెం


విశాఖకు చెందిన చోడవరం చిత్రకళా నిలయం ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి చిత్రకళ పోటీల్లో రావులపాలెం ఎస్విఎస్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాలు సాధించారని హెచ్ఎం కె.సువర్ణకుమారి తెలిపారు. సీనియర్స్ విభాగంలో జి.భవనశ్రీ, రుక్మిణి, బి.అలేఖ్య, బి.లక్ష్మీప్రసన్న బంగారు పతకాలు, మెరిట్ సర్టిఫికెట్లు సాధించారు. జూనియర్స్ విభాగంలో యార్లగడ్డ రిషిక, జె.దివ్యవెంకటగంగాదేవి, కె.దుర్గాలక్ష్మి, ఎం.హేమ ప్రవల్లిక సుహాసిని, కె.జ్ఞానముక్తేశ్వరి బంగారు పతకాల తోపాటు మెరిట్ సర్టిఫికెట్లను సాధించారు. ఈసందర్భంగా హెచ్ఎం విద్యార్థులను, డ్రాయింగ్ టీచర్ డి.వెంకటమధుమూర్తిని అభినందించారు.

పోర్టులతో రాష్ట్రం అభివృద్ధి

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్

ప్రజాశక్తి - కాకినాడ

పోర్టులతో రాష్ట్రం అభివృద్ధి చెందనుందని పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమరనాథ్ తెలిపారు. శుక్రవారం రూ.90 కోట్లతో కాకినాడ యాంకరేజి పోర్టులో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడారు. 30 వేల మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తున్న యాంకరేజి పోర్టు అభివృద్ధి పనులను తాను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఈ పనులతో ప్రస్తుత పోర్టు సామర్థ్యం మరో మిలియన్ టన్ను మేరకు పెరుగుతుందన్నారు. మరో 5వేల మందికి ఉపాధి లభిస్తుందన్నారు. దేశంలో రెండవ అతి పెద్ద సముద్ర తీరం 970 కిలోమీటర్లు రాష్ట్రం కలిగి ఉందన్నారు. నూతన పోర్టులతో తీరాన్ని అభివద్ధి చేయాలనే ఆలోచనతో మార్కిటైమ్ బోర్డును సిఎం ఏర్పాటు చేశారన్నారు. 10 పోర్టులతో అత్యధిక ఆదాయాన్ని అందించే రాష్ట్రంగా చరిత్రలో ఆంధ్రప్రదేశ్ నిలవబోతుందన్నారు. పోర్టులే కాకుండా 9 ఫిషింగ్ హార్బర్ల అభివృద్ధికి ముఖ్యంత్రి ఆదేశించారన్నారు. ఇప్పటికే నాలుగు హార్బర్ల నిర్మాణం జరుగుతుదన్నారు. ఉప్పాడ హార్బర్లో రూ.270 కోట్లతో మరో హార్బన్ను నిర్మిస్తామన్నారు. బల్క్డ్రగ్ పార్కు కాకినాడ తీరంలోనే రూ.1000 కోట్లతో ఏర్పాటు కానుందన్నారు. దీని ద్వారా 20 వేల మందికి ప్రత్యక్షంగా, మరో 20 వేల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందన్నారు. ఈ పార్కు వల్ల నష్టం జరుగుతుందని ప్రతిపక్షాలు లేఖలు రాయడం దురదృష్టకరమన్నారు. దేశంలో అత్యధికంగా బియ్యం ఎగుమతులు జరుగుతున్న కాకినాడ యాంకరేజి పోర్టుపై కూడా మాదకద్రవ్యాల సరఫరా జరుగుతోందని బురద జల్లి దెబ్బతీసే ప్రయత్నం చేశారన్నారు. వ్యవసాయ ఆధారిత జిల్లా ఉన్న ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాను రానున్న కాలంలో పారిశ్రామిక ప్రాముఖ్యత కలిగిన జిల్లాగా మలచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కషి చేస్తోందన్నారు. త్వరలో విశాఖపట్టనం, కాకినాడ తీరంలో రూపుదిద్దుకోనున్న పెట్రో కెమికల్ కారిడార్ దేశానికే తలమానికం కానుందని తెలియజేశారు. పారిశ్రామికా అభివద్ధితో పాటు ఈ ప్రాంతంలో ఐటి రంగ అభివద్ధికి కూడా చర్యలు చేపడతామన్నారు. యాంకరేజి పోర్టు కార్మికులు తన దష్టి తెచ్చిన సమస్యలను ముఖ్యమంత్రికి తెలిపి పరిష్కారం చూపుతామన్నారు. కార్యక్రమంలో కాకినాడ లో తొలిసారిగా 8వేల టన్నుల సామర్థ్యంతో బ్రోత్రా షిప్పింగ్, సాన మెరైన్ సంస్థల ద్వారా నిర్మించిన షిప్ను ఆయన ప్రారంభించారు. మంత్రి వేణు మాట్లాడుతూ యాంకరేజి పోర్టు అభివృద్ధితో పోర్టుపై ఆధారపడిన 30 వేల కార్మికులకు సిఎం భరోసానిచ్చారన్నారు. ఆర్ అండ్ బి శాఖ మంత్రి దాడిశెట్టి రాజా మాట్లాడుతూ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంశంలోను, జిడిపి వద్ధిలోను ఆంధ్రప్రదేశ్ దేశంలో అగ్రస్థానంలో ఉందన్నారు. ఓర్వలేని ప్రతిపక్ష నేతలు, పక్షపాత మీడియా విష ప్రచారానికి పాల్పడుతున్నాయన్నారు. కాకినాడ ఎంపి వంగాగీత మాట్లాడుతూ జిల్లాలో పోర్టులు అభివద్ధి హర్షణీయమన్నారు. పారిశ్రామిక విస్తరణ అవసరాల దష్ట్యా విమానాశ్రయాన్ని కూడా మంజూరు చేయాలని మంత్రిని కోరారు. ఎపి మారిటైం బోర్డు చైర్మన్ కె.వెంకటరెడ్డి, ఎంఎల్ఎ కురసాల కన్నబాబు మాట్లాడుతూ కాకినాడ యాంకరేంజి పోర్టు పూర్వ వైభవాన్ని అందుకోనున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ఎపి మారిటైం బోర్డు డిప్యూటీ సిఇఒ బిఎం.రవీంద్రరెడ్డి, కలెక్టర్ కృతికా శుక్లా, కుడా చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, మాజీ మేయర్ సుంకర శివప్రసన్న, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ద్వారంపూడి వీరభద్రారెడ్డి, పోర్టు ఆఫీసర్ కెప్టెన్ కె.ధర్మశాస్త్ర, మెరైన్ ఎస్ఈ జి.వి.రాఘవరావు, కోకనాడ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వారణాసి రాఘవులు, కార్మిక సంఘాల నేతలు ఎ.సత్తిబాబు, పి.నూకరాజు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న మంత్రి అమర్నాథ్

మృత్యుఒడికి దర్శిత్

జిజిహెచ్లో చికిత్స పొందుతూ మృతి
14 రోజుల క్రితం విద్యుదాఘాతానికి గురైన చిన్నారి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్, తాళ్లపూడి



విద్యుదాఘాతంతో రెండు కాళ్లను కోల్పోయి కాకినాడ జిజిహెచ్లో చికిత్స పొందుతున్న జొన్నకూటి దర్శిత్(3) 14 రోజుల పాటు మృత్యువుతో పోరాడి శుక్రవారం సాయంత్రం తుది శ్వాస విడిచాడు. చిన్నారి మరణం పలువురిని కలిచివేసింది. పలువురు దాతలు స్పందించినా చిన్నారిని మృత్యుకోరల నుంచి బతికించలేకపోయారు. దర్శిత్ మరణంతో సొంత గ్రామమైన పైడిపెట్టలో విషాదం నెలకొంది.

తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి మండలం పైడిమెట్టకు చెందిన దర్శిత్ మూడేళ్ల బాలుడు. ఆడుతూపాడుతూ తిరిగేవాడు. చిన్నారి తల్లి చాందిని ఈ నెల 12న డాబాపై దుస్తులు ఆరబెట్టేందుకు వెళ్లింది. ఆమెతో పాటు దర్శిత్ వెళ్లాడు. ఆమె పనిలో నిమగ్నమై ఉండగా డాబా చెంతనే ఉన్న 33కెవి విద్యుత్లైన్ల వద్ద దర్శిత్ అడుకుంటూ విద్యుదాఘాతానికి గురై పడిపోయాడు. ఇది గమనించి తల్లి వెంటనే స్థానికంగా ఉన్న ప్రయివేటు ఆసుపత్రికి తరలించింది. పరిస్థితి విషమంగా ఉండటంతో కాకినాడ జిజిహెచ్కు తీసుకెళ్లింది. నాలుగు రోజుల చికిత్స అనంతరం ఇన్ఫెక్షన్ సోకడంతో బాలుడి రెండు కాళ్లను మోకాళ్ల కింది వరకూ వైద్యులు తొలగించారు. అప్పటి నుంచి పరిశీలనలో ఉంచారు. ఇన్ఫెక్షన్ తగ్గకుంటే మోకాళ్లపై వరకూ తొలగించాల్సి ఉంటుందని వైద్యులు తెలిపారు. శుక్రవారం నాటికి కూడా ఇన్ఫెక్షన్ తగ్గకపోవడంతో కుడికాలులో కొంత భాగాన్ని శస్త్రచికిత్స చేసి తొలగించారు. అనంతరం దర్శిత్ను వార్డుకు తరలించారు. కొద్దిసేపటికే పల్స్ పడిపోవడంతో చిన్నారి మృతి చెందాడు. చిన్నారి ఎలాగైనా బతుకుతారని అందరూ ఎదురుచూశారు. పేద కుటుంబం కావడంతో ఎంతో మంది దాతలు స్పందించి ఆర్థిక సాయం కూడా అందించారు. అయినప్పటికీ చిన్నారి మృతి చెందడంతో అందరిలోనూ విషాదం అలముకుంది.

పలువురి పరామర్శ, ఆర్థిక సాయం

జిజిహెచ్లో చికిత్స పొందుతున్న చిన్నారిని శుక్రవారం ఉదయం పలువురు పరామర్శించారు. దాతలు ఆర్థికం సాయం సైతం అదంఇంచారు. హోం మంత్రి తానేటి వనిత, ఎంపీ వంగా గీత, కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్పి ఎం.రవీంద్రనాథ్బాబు చిన్నారిని పరామర్శించారు. మంత్రి వనిత జిజిహెచ్ అధికారులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. తల్లిదండ్రులను ఓదార్చారు. ఇదే రోజు సాయంత్రం చిన్నారని మృతువొడికి చేరాడు. గోపాలపురం మండలం వాదాలకుంటకు చెందిన ఠాగూర టీమ్ చిన్నారి వైద్యం కోసం రూ.40వేలు సాయం అందించారు.

అన్ని రంగాల్లో ప్రభుత్వ విఫలం

ప్రజాశక్తి-రావులపాలెం

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి వైసిపి నేతలు అబద్ధాలతో ప్రజల్ని మభ్యపెడుతున్నారని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు అన్నారు. శుక్రవారం రావులపాలెం మండలం పొడగట్లపల్లిలో అల్లూరి సత్తి రాజు గహం వద్ద క్లస్టర్ 5 పరిధిలో క్లస్టర్, యూనిట్ ఇన్ఛార్జిలు, బూత్ కన్వీనర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సత్యానందరావు మాట్లాడారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం చేసేందుకు సిద్ధం కావాలన్నారు. ఈ సమావేశంలో గుత్తుల పట్టాభిరామారావు, బండారు శ్రీనివాసరావు, అల్లూరి పెదకృష్ణంరాజు, జి.సత్తిబాబు, కె.రాజు, పమ్మి సుబ్బయ్య, మారే ఆనందకుమార్ తదితరులు పాల్గొన్నారు.

లింగ వివక్షకు వ్యతిరేకంగా ప్రచారం

ఆత్రేయపురం : లింగ వివక్షకు వ్యతిరేకంగా గ్రామాల్లో ప్రచారం చేయాలని జడ్పిటిసి సభ్యులు బోనం సాయిబాబు, ఎంపిడిఒ నాతి బుజ్జి అన్నారు. శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతోను, వెల్ఫేర్ అసిస్టెంట్లు, డ్వాక్రా విలేజ్ ఆర్గనైజేషన్లకు ఈ మేరకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈనెల 25 నుంచి వచ్చేనెల 23వరకూ ఈ ప్రచారం జరుగుతుందన్నారు. దీన్ని విజయవంతం చేయాలని కోరారు.

మురుగుకాలువ పరిశీలన

తాళ్లరేవు : మండలంలోని మల్లవరం పంచాయతీ గ్రాంట్ ఏరియా, యానాం దొమ్మేటి వారి పేట సరిహద్దులో ఉన్న మురుగు కాలువ గేట్లను అధికారులు శుక్రవారం పరిశీలించారు. మురుగు కాలువకు తలుపులు బిగించాలని, కాలువను బాగు చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ఇటీవల స్పందనలో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు అధికారులు పరిశీలించారని సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు తెలిపారు. మురుగు కాలువ పూడుకు పోవడంతో వందలాది ఎకరాల్లో పంట ప్రతి ఏడూ ముంపునకు గురవుతుందన్నారు. రైతులు లక్షల రూపాయలు నష్టపోతున్నారని తెలిపారు. తలుపులు పూర్తిగా పాడైపోవడం వల్ల గోదావరిలో నీరు ఎక్కువగా ఉన్నప్పుడు పొలాల్లోకి ఎగబాకుతుందన్నారు. పరిశీలన అనంతరం సమస్యను జిల్లా అధికారుల దష్టికి తీసుకెళ్తామని డ్రెయినేజీ శాఖ అధికారులు తెలిపారని రాజబాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో కుక్కల కృష్ణ, మేడిశెట్టి శ్రీనివాసు, డ్రెయినేజీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి - గండేపల్లి

ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, డీన్ డాక్టర్ రవి కుమార్ బెస్ట్ లైబ్రరీ యూజర్ అవార్డు పొందిన అధ్యాపకులకు, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కె.వెంకటరమణ, విభాగాధిపతులు, ఫాకల్టీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎఎస్ఒఎంఇ విద్యార్థి విభాగం ప్రారంభం

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో అమెరికన్ సొసైటీ అఫ్ మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థి విభాగాన్ని ఆదిత్య గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. మెకానికల్ విద్యార్థులకు పరిశోధనలకు, ఉద్యోగావకాశాలకు ఇది ఉపయుక్తంగా ఉంటుందని ఆయన తెలిపారు. మేనేజర్ తానియా రోడ్రిగస్ మాట్లాడుతూ ఈ సొసైటీ విద్యార్థులకే కాక అధ్యాపకులకూ ఉపయోగమన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ డోలా సంజయ్ సుబ్రహ్మణ్యం, డీన్ డాక్టర్ ఎ.రామకృష్ణ, మెకానికల్ విభాగాధిపతి పులి దానయ్య పాల్గొన్నారు.

సులభ్ కాంప్లెక్స్ పనుల పరిశీలన

ప్రజాశక్తి - జగ్గంపేట

సులభ్ కాంప్లెక్స్ నిర్మాణం వేగవంతంగా జరగాలని జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు అన్నారు. శుక్రవారం ఆయన జగ్గంపేటలోని ట్రావెల్స్ బంగ్లా ఆవరణలో నిర్మిస్తున్న సులభ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను పరిశీలించారు. దూర ప్రాంతాల నుంచి టౌనుకు చేరుకున్న వారికి మరుగుదొడ్ల సమస్య లేకుండా ఉండేందుకు దీన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. ఆయన వెంట వైసిపి రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి రఘురామ్ ఉన్నారు.

ఆదిత్యలో ముగిసిన డేటా సైన్స్ ఫెయిర్

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల బీఎస్సీ డేటా సైన్స్ విభాగం ఆధ్వర్యంలో టెక్నికల్ వర్క్ షాప్ " డేటా సైన్స్ ఫెయిర్ ఘనంగా ముగిసినట్లు జరిగినట్లు కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్ నాయుడు తెలిపారు. కళాశాల బీఎస్సీ డేటా సైన్స్ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజులు పాటు జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు ప్రాజెక్ట్ ఎక్స్ప్రో, క్విజ్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన టెక్ మహేంద్ర సీనియర్ డేటా సైంటిస్ట్ పి మోహన్ ఉత్తమ ప్రాజెక్టులను రూపొందించిన విద్యార్థులను అభినందించి విజేతలకు పశంసాపత్రాలను, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇంచార్జ్ మూర్తి, కంప్యూటర్స్ అధ్యాపకులు విజయలక్ష్మి, దివాకర్ రావు, జానకి రామారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపిటిసిలకు గుర్తింపు కార్డుల పంపిణీ

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు ఎంపీపీ రాయుడు సునీత శుక్రవారం మండలంలోని ఎంపిటిసి సభ్యులకు గుర్తింపు కార్డులు అందజేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయతీరాజ్ విభాగం ద్వారా నూతనంగా ఈ ఏడాది నుంచి ఎంపిటిసి లకు గుర్తింపు కార్డులు రూపొందించిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్, ఎంపిడిఒ ఎం.అనుపమ, తహశీల్దార్ పోతురాజు, వైస్ ఎంపిపిలు ధూళిపూడి నాగేంద్రప్రసాద్, కొపనాతి లలిత , పలువురు ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతో అధిక దిగుబడులు

ప్రజాశక్తి- పెద్దాపురం

రబీ వరి సాగులో అధిక దిగుబడులు సాధించే విధంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై రైతుల్లో అవగాహన పెంచాలని వ్యవసాయ పరిశోధనా స్థానం అధిప డాక్టర్ పి.మునిరత్నం అన్నారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ పరిశోధన కేంద్రంలో వ్యవసాయ అధికారులతో జరిగిన జిల్లా స్థాయి సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. వచ్చే రబీ కాలానికి ప్రాంతాలవారీగా సరిపడే వరి విత్తనాలపై ఆయన వివరించారు. సమావేశంలో ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ వి నరసింహారావు, డాక్టర్ ఏ సీతారామ శర్మ,డాక్టర్ బి బాలాజీ నాయక్, డాక్టర్ ఐ సుధీర్ కుమార్, సుజాత, జ్యోతిర్మయ్, బోసు పాల్గొన్నారు.

18.84 మెట్రిక్ టన్నుల పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం రూరల కాతేరు గ్రామన్ బ్రిడ్జి సమీపంలో వ్యాన్లో అక్రమంగా తరలిస్తున్న 18.84మెట్రిక్ టన్నుల పిడిఎస్ బియ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రీజినల్ విజిలెన్స్ ఎస్పి పివి.రవికుమార్ ఈ వివరాలను వెల్లడించారు. తెలంగాణా రాష్ట్రం ఖమ్మం నుంచి పెద్దాపురానికి వ్యాన్లో తరలిస్తుండగా అధికారులు పట్టుకున్నారన్నారు. 345 బస్తాలలో వీటిని తరలిస్తున్నారని తెలిపారు. ఎటువంటి బిల్లులు లేకపోవడంతో సీజ్ చేశామని తెలిపారు. ఈ బియ్యం కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం బి.ప్రత్తిపాడుకు చెందిన మునుగుల శ్రీనివాస్కు చెందినవిగా గుర్తించామన్నారు. వీటి విలువ రూ.22.15 లక్షలు ఉంటుందన్నారు. వ్యాన్ పిఠాపురానికి చెందిన ఆకుల వీరబాబుకు చెందినదన్నారు. వ్యాన్ డ్రైవర్ గంట సుభాష్ను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. డ్రైవరు, అసిస్టెంట్, ఓనర్, బియ్యం యజ మానిపై క్రిమినల్ కేసులు నమోదు చేయా లని పోలీసులకు సిఫార్సు చేశామని తెలిపారు.

బడ్జెట్లో కాపులకు రూ.3 వేల కోట్లు కేటాయించాలి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

రాష్ట్ర బడ్జెట్లో కాపులకు రూ.3వేల కోట్లు కేటాయించాలని, కాపుల స్థితిగతులపై త్రీమెన్ కమిటీ నివేదికను బహిర్గతం చేయాలని ఆంధ్ర కాపు సద్భావన సంఘం డిమాండ్ చేసింది. శుక్రవారం కాకినాడలోని శుభం కాపు కళ్యాణ మండపంలో కాపు సద్భావన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి ఏసుదాసు అధ్యక్షతన కాపు ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. కాపు జెఎసి రాష్ట్ర సభ్యుడు ఆరేటి ప్రకాష్ మాట్లాడుతూ కాపుల అధ్యయానికి రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, కురసాల కన్నబాబు, అంబటి రాంబాబులతో కమిటీని నియమించిందన్నారు. మూడేళ్లు దాటినా అసలు కమిటీ ఉందో లేదో తెలీని పరిస్థితి నెలకొందన్నారు. ఐదు శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాపు కార్పొరేషన్కు రూ.1000 కోట్లు కేటాయించాలని, విద్య రుణ పథకం అమలు చేయాలని, వ్యక్తిగత రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి ఏసుదాసు మాట్లాడుతూ కాపులకు జనాభా ప్రకారం దామాషా పద్ధతిలో రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. కాపు యువతకు వృత్తి శిక్షణ నైపుణ్యాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం సురుచి కాజా అధినేత పోలిశెట్టి మల్లిబాబును ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బసవా ప్రభాకరరావు, పి.రామలక్ష్మి, రెడ్నం రాజా, ఎ.శ్రీలక్ష్మి, వెంకటేష్ నాయుడు, పెంటపాటి చంద్రశేఖర్, గట్టి సత్యనారాయణ, చిట్నీడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇంటి పన్నుల వసూళ్లపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి -రౌతులపూడి

ఇంటి పన్నుల వసూళ్లపై పంచాయతీ కార్యదర్శులు దృష్టి సారించాలని పెద్దాపురం డిఎల్పిఒ బాలమణి అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఆమె సమావేశమయ్యారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఎ.మల్లవరం గుమ్మరేగుల గ్రామాల్లో ఉన్న చెత్త నుంచి సంపద కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఆమె వెంట ఇఒపిఆర్డి వెంకట్రావు ఉన్నారు.

పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక శివాలయం వీధిలోని రూ.11.99 లక్షలతో నిర్మించనున్న పొట్టి శ్రీరాములు మున్సిపల్ పాఠశాల నిర్మాణ పనులకు శుక్రవారం మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంఇఒ సిహెచ్.వి. సత్యనారాయణ, కౌన్సిలర్ జి.అప్పారావు, కౌన్సిల్ కోఆప్షన్ సభ్యులు వాసంశెట్టి గంగ, వైసిపి నాయకులు కనకాల సుబ్రహ్మణ్యేశ్వరరావు, బొడ్డు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కష్టపడే వారికి సముచిత స్థానం

కాకినాడ కార్పొరేషన్ : కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసిన వారికి సముచిత స్థానం లభిస్తుందని పిసిసి సభ్యులు నులుకుర్తి వెంకటేశ్వర్లు, ఆకుల వెంకటరమణ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పిసిసి నూతన అధ్యక్షులుగా గిడుగు రుద్రరాజుని నియమించడంతో కాకినాడ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మిఠాయిలు పంచి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ రుద్రరాజు నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చెందుతుందని అన్నారు.